
అందోల్: జోగిపేటలో బీఆర్ఎస్ నాయకుల ప్రచారం


అమీన్‌పూర్: బీరంగూడలో ప్రచారం చేస్తున్న మున్సిపల్ వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్


వట్‌పల్లి : వట్‌పల్లిలో బజ్జీలు వేస్తూ ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

# ఆఖిరి రోజు.. గులాబీ జోరు

**ఇంటింటికీ బీఆర్ఎస్ శ్రేణులు ■ కారుకు ఓటేసి బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని విస్తృత ప్రచారం ■ ఊరూరా బ్రహ్మరథం పట్టిన ప్రజలు**


న్యాల్‌కల్: కల్‌బేమల్‌లో ఇంటింటి ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు



గుమ్మడిదల: కానుకుంటలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

*లోక్ సభ ఎన్నికల ప్రచారానికి శనివారం తెరపడింది. చివరి రోజున బీఆర్ఎస్ శ్రేణులు జోరుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. నేతలకు ఊరూవాడా బ్రహ్మరథం పట్టింది. బీఆర్ఎస్ మెదక్, జహీరాబాద్ ఎంపీ అభ్యర్థులు వెంకట్రామిరెడ్డి, గాలి అనిల్‌కుమార్‌కు మద్దతుగా ప్రతి ఓటరును కలిసి కారుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ ఫలాల గురించి వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఆరు గ్యారెంటీలతో కాంగ్రెస్ ప్రజలను ఎలా మోసం చేస్తున్నదో.. బీఆర్ఎస్‌కు ఎందుకు ఓటెయ్యాలో చెప్పారు. సోమవారం కారు గుర్తుకు ఓటేసి కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.*

*- నమస్తే తెలంగాణ నెట్‌వర్క్, మే 11*


సిర్గాపూర్: ప్రచారం నిర్వహిస్తున్న ఎంపీపీ మహిపాల్ రెడ్డి


హత్నూర: దౌల్తాబాద్‌లో కరపత్రాలు పంపిణీ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



కోహీర్: జహీరాబాద్ పట్టణంలో ..



బొల్లారం: 17వ వార్డులో ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ మున్సిపల్ శాఖ అధ్యక్షుడు హనుమంత్ రెడ్డి


గుమ్మడిదల: ఉపాధిహామీ పనులు చేస్తూ..


రాయికోడ్: ఇంటింటి ప్రచారంలో బీఆర్ఎస్ నాయకులు


జిన్నారం: జంగంపేటలో కారుకు ఓటేయాలని కోరుతున్న జడ్పీవైస్ చైర్మన్ ప్రభాకర్


గుమ్మడిదల: అనంతారంలో దివ్యంగుడిని ఓటు అడుతున్న బీఆర్ఎస్ శ్రేణులు


బొల్లారం: వినాయక్ నగర్‌లో మహిళా ఓటర్లను ఓటు అభ్యర్థిస్తున్న నాయకులు


రామచంద్రాపురం: విద్యుత్‌నగర్‌లో ఓట్లు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

## వెంకట్రామిరెడ్డిని గెలిపించుకుందాం

**పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి**

పటాన్‌చెరు, మే 11: జనం గుండెల్లో ఉన్న పార్టీ బీఆర్ఎస్ అని, మెదక్ ఎంపీగా వెంకట్రామిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుందామని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. శనివారం ప్రకటనలో కోరారు. స్వరాష్ట్ర సాధనకు కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ 13 ఏండ్లు కొట్లాడిందని పేర్కొన్నారు. కేసీఆర్ సీఎంగా తొమ్మిదిన్నర ఏండ్ల పాలనలో జరిగిన అభివృద్ధి, సంక్షేమం చారిత్రాత్మకం అన్నారు. మాయ మాటలు చెప్పి కాంగ్రెస్ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిందని, మతతత్వ నినాదంతో బీజేపీ ఎంపీ ఎన్నికల్లో పోటీ పడుతున్నదని ఆరోపించారు. బీజేపీ మత రాజకీయాలు చేస్తూ ప్రజల్లో భయాందోళనలు సృష్టిస్తున్నదన్నారు. మత సామరస్యం కోసం పనిచేసిన పార్టీ బీఆర్ఎస్ మాత్రమేనన్నారు. బీఆర్ఎస్‌తోనే తెలంగాణ ప్రజల వాణి పార్లమెంట్‌లో ఉంటుందన్నారు. కేంద్రం మెడలువంచి నిధులు తెచ్చే శక్తి బీఆర్ఎస్‌కు ఉన్నదని, బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి ఐఏఎస్ అధికారిగా పనిచేసిన వ్యక్తి అన్నారు. కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు.

**బీజేపీ, కాంగ్రెస్‌కు ఓటుతో బుద్ధి చెప్పాలి**

రామచంద్రాపురం, మే 11: భెల్ వర్కర్స్ యూనియన్ బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డికి ఏకగ్రీవంగా మద్దతు ప్రకటించిందని ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. భెల్ వర్కర్స్ యూనియన్ కార్యాలయంలో శుక్రవారం రాత్రి ఏర్పాటు చేసిన సమావేశానికి ఎమ్మెల్యే హాజరయ్యారు. అనంతరం యూనియన్ సభ్యులు బీఆర్ఎస్ అభ్యర్థికి ఏకగ్రీవ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తున్న ప్రధాని మోదీ నాయకత్వంలోని బీజేపీ ప్రభుత్వానికి కార్మికులు ఓటుతో బుద్ధి చెప్పాలన్నారు. నాయకులు ఆదర్శ్‌రెడ్డి, వర్కర్స్ యూనియన్ ప్రధానకార్యదర్శి గడ్డం శ్రీనివాస్, యూనియన్ నాయకులు కుమార్, అశోక్, కిరణ్, వెంకటేశ్, కోటి పాల్గొన్నారు.


రామచంద్రాపురం: మాట్లాడుతున్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

## దేశానికే ఆదర్శంగా తెలంగాణను తీర్చిదిద్దాం


మాట్లాడుతున్న సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

**సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్**

సంగారెడ్డి, మే 11: బీఆర్ఎస్ హయాంలో తెలంగాణలో జరిగిన అభివృద్ధి దేశానికే ఆదర్శంగా నిలిచిందని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అన్నారు. శనివారం పట్టణంలోని ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతుల శ్రేయస్సు కోసం కేసీఆర్ ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టారనని, ఫలితంగా యాడాదికి రెండు పంటలు పండాయని గుర్తు చేశారు. జిల్లాల సంఖ్యను పెంచి పరిపాలనను ప్రజలకు చేరువ చేశారన్నారు. కాంగ్రెస్ అమలుకు సాధ్యం కాని హామీలిచ్చి గద్దెనెక్కి ప్రజలకు మొండి చేయి చూపిస్తున్నదని మండిపడ్డారు. కేసీఆర్ బస్సు యాత్ర ఎక్కడికి వెళ్లినా ప్రజలు బ్రహ్మరథం పట్టారని, ప్రభుత్వంపై పోరాటం చేయాలంటే మెదక్ ఎంపీగా వెంకట్రామిరెడ్డిని గెలిపించాలని కోరారు. గెలిచిన వెంటనే రూ.వంద కోట్లతో ట్రస్టు ఏర్పాటు చేసి పేద విద్యార్థులకు ఖర్చు చేస్తానని బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి ప్రకటించడం గొప్ప విషయమన్నారు. వెంకట్రామిరెడ్డి విద్యావంతుడు, కలెక్టర్‌గా పనిచేసిన అనుభవం ఉందని, అలాంటి వ్యక్తిని పార్లమెంట్‌కు పంపించాలన్నారు. సమావేశంలో కౌన్సిలర్ కొత్తపల్లి శ్రీకాంత్(నాని), గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ నరహరిరెడ్డి, కాసాల బుచ్చిరెడ్డి, ఆర్.వెంకటేశ్వర్లు, డాక్టర్ శ్రీహరి, నారాయణ యాదవ్, మసూద్ తదితరులు ఉన్నారు.


ర్యాండమైజేషన్‌లో జిల్లా ఎన్నికల అధికారి వల్లూరు క్రాంతి, తదితరులు

## మూడో విడత ర్యాండమైజేషన్ పూర్తి

సంగారెడ్డి కలెక్టరేట్, మే 11: లోక్ సభ ఎన్నికల్లో భాగంగా పోలింగ్ సమయం దగ్గరపడిన నేపథ్యంలో పోలింగ్ సిబ్బందికి సంబంధించి మూడో విడత ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేశారు. సాధారణ ఎన్నికల పరిశీలకుడు గోపాల్ జి తివారీ, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వల్లూరు క్రాంతి పర్యవేక్షణలో ఈ ప్రక్రియ కొనసాగింది. శనివారం కలెక్టరేట్‌లోని ఎన్ఐసీ హాల్‌లో జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గానికి సంబంధించి ఎన్నికల నిబంధనల ప్రకారం పారదర్శకంగా ఎన్ఐసీ సాఫ్ట్‌వేర్ వినియోగిస్తూ ఆన్‌లైన్‌లో పోలింగ్ సిబ్బందికి సంబంధించిన ర్యాండమైజేషన్ పూర్తి చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జుక్కల్ 255, కామారెడ్డి 266, ఎల్లారెడ్డి 270, బాన్సువాడ 258, అందోల్ 313, నారాయణఖేడ్ 298, జహీరాబాద్ 313 నియోజకవర్గాలకు సంబంధించిన పోలింగ్ కేంద్రాలకు ప్రిసైడింగ్ 2,344, సహాయ ప్రిసైడింగ్ 2,344, ఓపీఓలు 4,688 మందిని మూడో విడత ర్యాండమైజేషన్ ద్వారా ఎంపిక చేసినట్లు వెల్లడించారు. డీఆర్సీ సెంటర్‌లో ఈ నెల 12న ఉదయం 7 గంటలకు రిపోర్ట్ చేయాలన్నారు. మొత్తం 1973 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో డీఆర్వో పద్మజారాణి, ట్రైనీ కలెక్టర్ మనోజ్, డీఈవో వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## విధుల్లో నిర్లక్ష్యం వద్దు

సంగారెడ్డి కలెక్టరేట్, మే 11: లోక్‌సభ ఎన్నికల విధుల్లో నియమించబడిన ఉద్యోగులందరూ వారికి కేటాయించిన విధులు సక్రమంగా నిర్వర్తించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వల్లూరు క్రాంతి స్పష్టం చేశారు. ప్రిసైడింగ్ అధికారులు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు, ఇతర పోలింగ్ అధికారులు కేటాయించబడిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లో ఉదయం 9 గంటల వరకు రిపోర్ట్ చేయాలని సూచించారు. రిజర్వ్ పోలీసు సిబ్బంది డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో అందుబాటులో ఉండాలని పేర్కొన్నారు. విధుల్లో ఏ మాత్రం నిర్లక్ష్యం వహించినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## కాంగ్రెస్, బీజేపీలు దొందూ దొందే..

**ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు**

కోహీర్, మే11: దొంగ హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్‌కు ఓటుతో బుద్ధి చెప్పాలని ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. శుక్రవారం రాత్రి కోహీర్ పట్టణంలోని రైల్వే గేటు నుంచి పాత బస్టాండ్ వరకు రోడ్ షో నిర్వహించారు. కాంగ్రెస్, బీజేపీలు రెండు ఒకటేనన్నారు. అందుకే ఎమ్మెల్సీ కవితను జైలులో పెట్టించారన్నారు. తెలంగాణ ఉద్యమకారుడైన బీఆర్ఎస్ అభ్యర్థి గాలి అనిల్‌కుమార్‌ను గెలిపించాలని కోరారు. రోడ్ షోకు వేలాది మంది తరలిరావాడం బీఆర్ఎస్ అభ్యర్థి గెలుపునకు నాంది అన్నారు.

**నిరంతరం అందుబాటులో ఉంటా..**

జహీరాబాద్ నియోజకవర్గం లోక్‌సభ స్థానం నుంచి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను ఎంపీగా గెలిపించండి.. యువతకు ఉపాధి కల్పిస్తాను.. జహీరాబాద్ అభివృద్ధికి నిమ్జ్‌లో పరిశ్రమలు ఏర్పాటు చేయిస్తానని బీఆర్ఎస్ అభ్యర్థి గాలి అనిల్‌కుమార్ అన్నారు. అన్ని మండల కేంద్రాల్లో జాబ్ మేళాలు నిర్వహించి, యువతకు ఉద్యోగావకాశాలను కల్పించేందుకు కృషి చేస్తానన్నారు. ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉంటానని, తన విజయానికి కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎన్నికల సమన్వయ కర్త దేవీప్రసాద్, పీఏసీఎస్ చైర్మన్ స్రవంతి రెడ్డి, పట్టణ అధ్యక్షుడు ఇష్తికార్, మాజీ సర్పంచ్‌లు రాజశేఖర్, నర్సింహులు, ఖీజర్ యాఫై, కలీం, సావూద్, గణేశ్‌రెడ్డి, ఆనంద్, మొల్లయ్య, సందీప్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు, పక్కన బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి గాలి అనిల్‌కుమార్

## కేసీఆర్‌ను విమర్శిస్తే ఊరుకోం


మాట్లాడుతున్న రాష్ట్ర లేబర్ వెల్ఫేర్ బోర్డు మాజీ చైర్మన్ దేవేందర్‌రెడ్డి

హత్నూర, మే 11: వార్డు మెంబర్‌గా గెలిచే సత్తాలేని మాజీ ఎమ్మెల్యే మదన్‌రెడ్డికి రాజకీయ భిక్షపెట్టి రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిపించిన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కుటుంబంపై విమర్శలు చేస్తే సహించేది లేదని రాష్ట్ర లేబర్ వెల్ఫేర్ బోర్డు మాజీ చైర్మన్ ఉమ్మన్నగారి దేవేందర్‌రెడ్డి హెచ్చరించారు. శనివారం హత్నూర మండలం మంగాపూర్‌లో విలేకరుల సమక్షంలో శుక్రవారం మాజీ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి కేసీఆర్ కుటుంబంపై చేసిన ఆరోపణలను ఖండించారు. మాజీ సీఎం కేసీఆర్ మదన్‌రెడ్డికి మెదక్ ఎంపీ టికెట్టు ఇస్తానంటే వదలుకొని నేడు లేనిపోని ఆరోపణలు చేయడం సమంజసం కాదన్నారు. కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ చంద్రాగౌడ్, ఎంపీపీ వావిలాల నర్సింహులు, నాయకులు దామోదర్‌రెడ్డి, శివశంకర్‌రావు, కుంటమీది వీరేశం, కిశోర్, యాదయ్య, శ్రీనివాస్, సురేందర్‌రెడ్డి, శంకర్ పాల్గొన్నారు.


గులాబీ కండువా కప్పుతున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు

## బీఆర్ఎస్‌లో పలువురి చేరిక


కోహీర్, మే 11: బీఆర్ఎస్ జహీరాబాద్ ఎంపీ అభ్యర్థి గాలి అనిల్‌కుమార్‌ను గెలిపిద్దామని ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు అన్నారు. శనివారం రంజోల్ గ్రామానికి చెందిన యువ నాయకుడు ఉమాకాంత్‌రెడ్డి ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. కొత్తూర్(బి) గ్రామానికి చెందిన మాజీ వార్డు సభ్యుడు రియాజ్, మతిన్, బిచ్చప్ప బీఆర్ఎస్ సొంత గూటికి చేరారు. వారికి గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు.

**కాంగ్రెస్, బీజేపీని బొందపెట్టాలి**

న్యాల్‌కల్, మే 11: అబద్ధపు హామీలిచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్‌ను బొందపెట్టాలని ఎమ్మెల్యే మాణిక్‌రావు, ఉమ్మడి జిల్లా సహకార సంఘం చైర్మన్ శివకుమార్ పిలుపునిచ్చారు. మండలంలోని రాజోలా, వడ్డి గ్రామాల్లో ఇంటింటి ప్రచారం చేశారు.

## బీఆర్ఎస్‌తోనే తెలంగాణ అభివృద్ధి

కల్హేర్, మే 11: కాంగ్రెస్ నాయకులు చెప్పే మోసపూరిత హామీలను నమ్మి ఓట్లేస్తే గోస తప్పదని, తెలంగాణ అభివృద్ధి కోసం పోరాటం చేసేది బీఆర్ఎస్ ఒక్కటేనని నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని కల్హేర్, బీబీపేట్ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జహీరాబాద్ పార్లమెంట్ అభ్యర్థి గాలి అనిల్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్ చేసిన అభివృద్ధిని, ప్రస్తుత కాంగ్రెస్ పాలలను చూసి ఓటు వేయాలన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ నర్సింహారెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాంసింగ్, మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, తదితరులు పాల్గొన్నారు.


కల్హేర్‌లో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

## జహీరాబాద్ బీఆర్ఎస్ అడ్డా

**బీఆర్ఎస్ పార్లమెంట్ ఎన్నికల సమన్వయ కర్త దేవీప్రసాద్**

కోహీర్, మే 11: లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ జహీరాబాద్ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న గాలి అనిల్‌కుమార్‌ను గెలిపించి జహీరాబాద్ బీఆర్ఎస్ అడ్డా అని మరోసారి నిరూపించాలని బీఆర్ఎస్ పార్లమెంట్ ఎన్నికల సమన్వయకర్త దేవీప్రసాద్ పిలుపునిచ్చారు. శనివారం జహీరాబాద్‌లో ముఖ్య నాయకులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా దేవీప్రసాద్ మాట్లాడుతూ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి గాలి అనిల్‌కుమార్ గెలుపు కోసం ఎమ్మెల్యే మాణిక్‌రావు, డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్, తదితర ముఖ్య నాయకులతో కలిసి నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారం నిర్వహించామన్నారు. గతంలో రెండు సార్లు ఎంపీగా బీఆర్ఎస్ అభ్యర్థి గెలిచాడని, మూడోసారి గాలి అనిల్‌కుమార్ గెలిపించాలన్నారు. ఓటింగ్ శాతం పెంచేందుకు కృషి చేయాలన్నారు. నాయకులు గుండప్ప, నామ రవి కిరణ్ గుప్తా, తట్టు నారాయణ, వెంకటేశం, నర్సింహులు పాల్గొన్నారు.

## మాతృమూర్తులకు సత్కారం

పటాన్‌చెరు, మే 11: నిస్వార్థంగా తమకు సేవలందిస్తున్నారని దివ్యాంగులు వారి మాతృమూర్తులను ఘనంగా సత్కరించారు. శనివారం పటాన్‌చెరు మండలం ఇస్నాపూర్ పరిధిలోని శ్రీకొమ్మూరి చారిటబుల్ ట్రస్ట్, రాష్ట్ర కండర క్షీణత వ్యాధి బాధితుల సంఘం కార్యదర్శి ఎం.రవికుమార్ ఆధ్వర్యంలో మాతృ దినోత్సవాన్ని నిర్వహించారు. తీవ్రమైన వైకల్యంతో ఉన్న దివ్యాంగులకు సేవలు అందిస్తున్న ఇరవై మంది తల్లులను ఘనంగా సన్మానించి రూ.వేయి నూట పదహార్లు అందజేసి గౌరవించారు. ఈ సందర్భంగా జిల్లా శిశు సంక్షేమ, దివ్యాంగుల, వయోవృద్ధుల జిల్లా సంక్షేమ అధికారి లలితాకుమారి మాట్లాడుతూ దివ్యాంగులు తమ మాతృమూర్తులను సత్కరించడం గొప్ప కార్యక్రమం అన్నారు. కార్యక్రమంలో ప్రభుత్వ ఉపాధ్యాయురాలు సంతోషమ్మ, శిరీష, ఏపీఎం శ్రీనివాస్, సామాజిక కార్యకర్త బాపు వెంకన్న, దివ్యాంగుల సంఘం అధ్యక్షుడు కంచిగిరి మహేశ్‌కుమార్ పాల్గొన్నారు.

**PUBLIC NOTICE**

This is to inform the general public that **B.Sukesh** is the owner of House No.3-2-196/4/C/C/A/1, Plot No. 7/Western Part, land admeasuring 111 Sq.yds. in survey no. 570 & 570/A, Situated at Sangareddy Town and Mandal, Sangareddy District who acquired the same vide Registered Gift Deed No.2991/2024 dated 02-05-2024 from B.Bharath, and B.Nagesh. Whosoever has got any claims or rights over the above mentioned property. Please contact J.Sivanesan, Advocate, Contact No. 9393099915 within 10 days from date of publication of this notice.